విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 93 | గురువారం 30. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా యాక్షన్ ప్లాన్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇందిరా భవన్‌లో టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశం.
- పార్టీ--ప్రభుత్వ సమన్వయంపై కీలక నిర్ణయాలు
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి
- రానున్న ఎన్నికల వ్యూహాలపై సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు
- ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) ప్రక్రియపై పార్టీ ప్రత్యేక దృష్టి
- ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కూడా సమావేశంలో రూపకపణ
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపైనా సమావేశంలో విస్తృతంగా చర్చ
- గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం
- కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలిచిన ఔత్సాహికుల ఎంపిక

ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు బాధ్యతలు అప్పగించాం



ఢిల్లీ (తెలంగాణ వాణి)

ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ--ప్రభుత్వ సమన్వయాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, రానున్న ఎన్నికల వ్యూహాలపై సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సమావేశం అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... భారత ప్రజాస్వామ్యానికి, భారత రాజ్యాంగానికి పౌరుడి ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యంతోనే ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) ప్రక్రియపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నియమించిన బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారు చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఏఐసీసీ సమీక్షించి అభినందించిందన్నారు. ఇంకా మిగిలిన నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ క్యాడర్, సంస్థాగత వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కూడా సమావేశంలో రూపొందించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో జరిగే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపైనా సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలిచిన ఔత్సాహికుల ఎంపికకు పారదర్శక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు బాధ్యతలు అప్పగించామని, వారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, పార్టీ సంస్థాగత నాయకులతో చర్చించి ముగ్గురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను పార్టీ అధిష్ఠానానికి సమర్పించాలని మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఇందిరా భవన్‌లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై విస్తృత చర్చ జరిగిందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రజా విస్తరణ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై విధానపరమైన నిర్ణయాలు తీసుకుని, వాటి అమలుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఎవీ)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది.




- తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు
- ఇవాళ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లండి
- ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన
- ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హనుమకొండ, జె.భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## విద్యార్థులపై దమనకాండకు సమాధానం చెప్పండి



- దాడి చేయమని ఎవరు ఆదేశించారు?.. కేంద్రాన్ని నిలదీసిన ప్రియాంక గాంధీ
- యువత ఆకాంక్షలను ప్రధాని మోదీ పట్టించుకోవడం లేదని విమర్శ



## కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ..

హైదరాబాద్ తెలంగాణ వాణి)

జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ గొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో నేడు గిరి ప్రదక్షిణ జరుగుతోంది. ఈ వేడుకలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇతర ప్రజాప్రతినిధులు గిరి ప్రదిక్షణకు హాజరయ్యారు. గిరి ప్రదక్షిణ అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ఆంజనేయ స్వామి ఆలయంలో వరుణ పూజ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ పూజ చేయనున్నారు. కొండగట్టులో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా గిరి ప్రదక్షిణ మార్గాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు

### భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు
- వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు
- బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారు
- రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటాం
- ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం
- నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి
- కాళేశ్వరం బ్యారేజీలు కేసీఆర్ హయాంలో నిర్మించడం వారి హాయంలోనే కూలిపోయాయి



హైదరాబాద్ తెలంగాణ వాణి)

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆం మాట్లాడటం సిగ్గుచేటని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ ఒడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును సరిగా కట్టి ఉంటే ఇప్పుడు ఈ సమస్య వచ్చి ఉండేదే కాదన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే కాళేశ్వరం విషయంతో తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు నీళ్లు ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ నెల 31న ఢిల్లీలో ఎన్డీఎస్ఏ సమావేశానికి పిలిచిందని తెలంగాణ ప్రభుత్వంతో పాటు సీడబ్ల్యూసీని కూడా పిలిచిందన్నారు. ఈ సమావేశంలో కాళేశ్వరంపై సమీక్ష చేసి ఎలా ముందుకు వెళ్లాలనేది నిర్ణయం తీసుకుంటామన్నారు. మాకు ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, పద్ధతి ప్రకారమే ముందుకు వెళ్తున్నామన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కేసీఆర్ హయాంలో నిర్మించడం వారి హాయంలోనే కూలిపోయాయన్నారు.

## విద్యార్థుల అణచివేతకు అమిత్ షా ఆదేశాలు

- లోక్‌సభలో రాహుల్ ప్రసంగంపై దుమారం
- యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు.
- వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి.
- ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్
- శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు.
- ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను.
- ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారు"



ఢిల్లీ (తెలంగాణ వాణి)

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై అధికార పక్ష ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమ ర్శలు గుప్పించారు. "యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు.

## తుది దశకు చేరుతున్న సర్ ప్రక్రియ

- ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణపై అధికారుల దృష్టి
- డిజిటలైజేషన్‌కు అడ్రస్ మార్పులు, అందుబాటు సమస్యలు అడ్డంకి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం గడువు సమీపిస్తుండగా ఇంకా స్పందించాల్సిన ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. మిగిలిపోయిన వారి అడ్రస్‌లను తెలుసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు, సిబ్బందితో సహా అందరూ ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణపై దృష్టి కేంద్రీకరించారు.



## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను అందులో వేస్తామంటే అర్థం లేదన్నారు.
- 'వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్షపాతం ఉంది.
- గతంలో ఎన్నడూ చూడని ప్రకృతి వైపరీత్యం ఎల్‌నినో.
- ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుంది.



## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే
- స్పీకర్ ప్రసాద్ కుమార్



## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- మూజువాణి ఓటుతో 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్ అమెండ్‌మెంట్ బిల్లు'కు ఆమోదం
- విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి.
- పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయి
- అనంతరం సభ గురువారానికి వాయిదా పడింది



## సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా



**కొత్తగూడెం, జులై 29 (తెలంగాణ వాణి)**
బీజేపీ జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంత్ శిరోమణి శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమతా భావం, సోదరభావం కోసం రవిదాస్ మహారాజ్ చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దలు, గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, యువ మోర్చా అధ్యక్షుడు మోహనకృష్ణ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ధార్మిక సెల్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా ఆఫీస్ కార్యదర్శి దొరిశెట్టి కుమార్, యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ, నల్లగట్ల తిరుపతయ్య, ముత్యాల వంశీ, భూక్య మోహన్, బానోత్ కుమార్, వీర ప్రతాప్, చర్ల రమేష్ బాబు, నారపోగు రాఘవలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో .59 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

- నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జులై 29 (తెలంగాణ వాణి)**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపనలు చేశారు. రూ.59 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ సీసీ రోడ్డు పనులతో పాటు బర్మా క్యాంపులో రూ.15 లక్షలతో నిర్మించనున్న కార్మిక సంక్షేమ భవన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, కార్పొరేటర్లు కూరపాటి సుధాకర్, పొలమూరి ధనలక్ష్మి, బోయిన విజయ్ కుమార్, సుప్రియ, నాయకులు ఎస్ కె ఫహీమ్, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, గోపికృష్ణ, గుత్తుల శ్రీను, ఖయూమ్, మండల రాజు, రాజేందర్, వాడే రాములు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది : డీహెచ్‌పీఎస్



**కొత్తగూడెం, జులై 29 (తెలంగాణ వాణి)**
ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులకు సమాన హక్కులు కల్పించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దళితుల అభివృద్ధికే వినియోగించాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఆగస్టు 3న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని దళితులు, యువత, మహిళలు, ప్రజాసంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్రకుమారి జిల్లా అధ్యక్షులు దొంత మాల చెన్నయ్య నాయకులు మామిడాల ధనలక్ష్మి ఉరుసు రామకృష్ణ పాలమూరు శ్రీనివాస్ ఎర్రవెల్లి శంకర్ మండల రాజు ఇమ్మానియేల్ దార్ల లక్ష్మి చెరుకు సారయ్య తదితరులు పాల్గొన్నారు

## భారతి నాట్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం



**కొత్తగూడెం, జూలై 29 (తెలంగాణ వాణి)**
గురు పౌర్ణమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెంలోని శ్రీ భారతి నాట్యాలయంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా, నాట్యాలయం శిక్షకురాలు పర్వీన్ చంద్‌కు మొక్కను అందజేసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్యాలయ విద్యార్థినులు, తల్లిదండ్రులు, కళాభిమానులు పాల్గొన్నారు. గురుపూజతో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# సింగరేణిలో ఆప్మెల్ సోలార్ బలం

- అభివృద్ధి బాటలో మరో ముందడుగు
- 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం
- ఏటా రూ.24 లక్షల విద్యుత్ ఖర్చు ఆదా
- రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభం
- స్వర్ణోత్సవ వేళ బహుముఖ విస్తరణకు సీఎండీ పిలుపు




**కొత్తగూడెం సింగరేణి, జులై 29 ( తెలంగాణ వాణి)**
విజయవాడలో ఉన్న సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ (ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్) స్వర్ణోత్సవాల సందర్భంగా ప్లాంట్ లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంటులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్ సి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మార్గనిర్దేశంలో సింగరేణితోపాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల ఆప్మెల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.63.13 కోట్ల టర్నోవర్, రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాలను ఆర్జించడంపై ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆప్మెల్‌ను సందర్శించిన సమయంలో ఇచ్చిన దిశానిర్దేశం, స్ఫూర్తితో సాధించిన విజయంగా అభివర్ణించారు. అలాగే ప్లాంట్‌ను సందర్శించిన సమయంలో ప్లాంట్ లో సౌకర్యాల మెరుగుదలకు హామీ ఇచ్చారని ,ఆయన ఆదేశాల పైన ప్లాంట్ ఆవరణలో సిసి, ఆర్సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1, 1976 లో ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం ప్లాంటులో తయారు చేస్తున్న యంత్ర పరికరాలు, విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను పరిగణన లోనికి తీసుకొని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడానికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుందన్నారు.




### = సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఖర్చులలో భారీ ఆదా

ఆప్మెల్ ప్లాంటు విద్యుత్, కాలనీ అవసరాలు కలిపి ప్రతీ ఏడాది 60 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రూ.1.24 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్లాంట్ తో ఏడాదికి 24 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. అలాగే పర్యావరణ హిత చర్యలకు ప్రోత్సాహం అందించినట్లు అవుతుంది. ఈ సందర్భంగా ఆప్మెల్ ఛైర్మన్ ఎన్వికె శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. విజయవాడ ఆప్మెల్ నుంచి ఎండి ఎర్రన్న ఇంకా ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సందర్భంగా జీఎం ఎన్. దామోదర్‌రావుకు టిబీజీకేఎస్ ఘన సన్మానం

**కొత్తగూడెం, జూలై 29 (తెలంగాణ వాణి)**
ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సెంట్రల్ వర్క్‌షాప్ జనరల్ మేనేజర్ ఎన్. దామోదర్‌రావును తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ, దామోదర్‌రావు సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శివకుమార్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు రవివర్మ, సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్, అసిస్టెంట్ ఫిట్ అమరేందర్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్



సెక్రటరీ సూర్యనారాయణ, టిబీజీకేఎస్ నాయకులు అహరోన్, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్‌పీఎం (జీఎం) కవిత నాయుడును సన్మానించిన టీజీబీకేఎస్ యూనియన్

**కొత్తగూడెం, జూలై 29 (తెలంగాణ వాణి):**
ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సింగరేణి ఐఆర్‌పీఎం (జనరల్ మేనేజర్) కవిత నాయుడును తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీజీబీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో కార్మికుల సంక్షేమం, పారిశ్రామిక సంబంధాల పరిరక్షణకు కవిత నాయుడు అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ తదితరులు పాల్గొని కవిత నాయుడుకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




# పట్టు పురుగుల పెంపకం పై రైతులు దృష్టి సారించాలి

అత్యధిక ఆదాయం సమకూర్చే పట్టుపురుగుల పెంపకం పై జిల్లా రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'నా పట్టు – నా అభిమానం 2.0' కార్యక్రమం కింద జిల్లా స్థాయి భాగస్వామ్య వర్గాల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారి లత, పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో అత్యధిక ఆదాయం సమకూర్చేది పట్టు పరిశ్రమ అని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,313 ఎకరాల్లో 482 మంది పట్టు రైతులు మల్బరీ సాగు చేస్తున్నారని తెలిపారు. 2026–27 సంవత్సరానికి 200 ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 42 ఎకరాల్లో సాగు ప్రారంభమైందని చెప్పారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులను పట్టు పరిశ్రమ వైపు మళ్లించడం కొంత సులభమవుతుందని, ఈ దిశగా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.




పట్టుపురుగుల పెంపకానికి సిద్దిపేట జిల్లా అనుకూలమైనదని, అలాగే మార్కెటింగ్ అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు. పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు నెలనెలా ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఒక ఎకరం వరి పండించడానికి అవసరమైన నీటితో రెండు ఎకరాల మల్బరీ తోటలను సాగు చేయవచ్చని చెప్పారు. ఒక ఎకరా మల్బరీ సాగు ద్వారా సంవత్సరానికి రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపుదలకు రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో వీబీజీ రాంజీ పథకం ద్వారా ఉచితంగా ఫామ్ పాండ్లు తప్పనిసరిగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 'మేరా రేషన్ – పరిశ్రమ శాఖ అధికారులు, పట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**
విద్యార్థులు విద్య, క్రీడలు తదితర రంగాల్లో రాణించాలంటే వారి ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భుక్తాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం, ఆరోగ్య పాఠశాల, వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన కళ్లద్దాలు, చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం 200 రోజుల హాజరు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి నాణ్యమైన యూనిఫాంలు అందజేస్తామని వెల్లడించారు. వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాధన, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నీలదేవి, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కోఆర్డినేటర్లు వెంకట రమణ, రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించి, విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధనలో కృత్రిమ మేధ (ఏఐ), శిక్షా కో–పైలట్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేపట్టాలని, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణతో పాటు ప్రతి నెల ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ట్రిపుల్ ఐటీలో 65కుపైగా సీట్లు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం శిక్షణను విజయవంతంగా నిర్వహించిన జిల్లా రిసోర్స్ పర్సన్లు దేవదాస్, రఘునాథ్‌లను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, అకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, జీసిడిఓ, ఎంఈఓలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లంపి స్కిన్ వ్యాధి నివారణకు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి: బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**
మావల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లంపి స్కిన్ (ముద్ద చర్మవ్యాధి) నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో పశువులను వ్యాధుల నుంచి రక్షించేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రామారావు రాథోడ్ మాట్లాడుతూ, ఆవులు, ఎడ్లకు లంపి స్కిన్, గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలను వేయించుకోవాలని సూచించారు. వర్షం కారణంగా టీకాలు వేయించుకోలేని పశువులకు మరో రెండు రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని ఇన్‌చార్జి పశువైద్యాధికారి డా. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పశువైద్య అధికారి డాక్టర్ సురేశ్, డాక్టర్ దూద్రామ్ రాథోడ్, డాక్టర్ గజానంద్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, సిబ్బంది అమీన్, పశుపోషకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపాతం వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూలై 29 (తెలంగాణ వాణి):**
జిల్లాలో నమోదయ్యే వర్షపాతం వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేసి సంబంధిత శాఖలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారుతహసిల్దార్ కార్యాలయంలోని భూగర్భ జలాల కొలతల కేంద్రం, అక్కాపూర్ గ్రామంలోని వర్షపాత మాపక కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఎల్లపల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని తనిఖీ చేసి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో సీపీవో గంగారెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, హైడ్రో జియాలజిస్ట్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లను అల్లుకున్న చెట్ల తీగలు.. పొంచి ఉన్న ప్రమాదం

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆందోళన

**వనపర్తి, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్ల తీగలు విపరీతంగా పెరిగి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఈ మొక్కలు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లను అల్లుకోవడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాంధీ చౌక్, కొత్త బస్టాండ్, రామాలయం, శ్రీనివాసపురం, మర్రికుంట, ఎంపీడీవో కార్యాలయం, పాత కలెక్టర్ నివాసం, పాన్గల్ రోడ్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ మొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, వర్షాకాలంలో తడి మొక్కల ద్వారా విద్యుత్ ప్రసరించే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. అలాగే కొన్ని చోట్ల హైటెన్షన్ విద్యుత్ వైర్లు కూడా ప్రమాదకర ఎత్తులో ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేకపోవడంతో మేత కోసం వచ్చే పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన



వ్యక్తమవుతోంది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, తీగలను



తొలగించడంతో పాటు భద్రతా కంచెలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే షార్ట్‌సర్క్యూట్లు, విద్యుత్ అంతరాయాలు, అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# గీతం ఫార్మసీకి ప్రతిష్టాత్మక 'ఏ' గ్రేడు

- హైదరాబాద్, విశాఖ ఫార్మసీ స్కూళ్లకు అత్యున్నత గుర్తింపు.
- జాతీయ స్థాయిలో మరో ఘన విజయం

**పటాన్ చెరు, జూలై 29 (తెలంగాణ వాణి):**
ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ), క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) సహకారంతో నాబెట్ నిర్వహించిన 2025--26 జాతీయ ఫార్మసీ కళాశాలల ర్యాంకింగ్, రేటింగ్‌లలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఘన విజయం సాధించింది. గీతం విశాఖపట్నం, హైదరాబాద్ ఫార్మసీ స్కూళ్లు రెండూ అత్యున్నతమైన 'ఏ' గ్రేడును దక్కించుకున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్ తెలిపారు. దేశ వ్యాప్తంగా బి.ఫార్మసీ కోర్సులు అందిస్తున్న 398 ఫార్మసీ కళాశాలలను ఈ మూల్యాంకనంలో పరిశీలించగా, వాటిలో కేవలం 64 సంస్థలు మాత్రమే ప్రతిష్టాత్మక 'ఏ' గ్రేడును సాధించాయి. ఈ జాతీయ ర్యాంకింగ్‌లో గీతం విశాఖపట్నం 43వ ర్యాంకు, గీతం హైదరాబాద్ 54వ ర్యాంకు సాధించి దేశంలోని అగ్రశ్రేణి ఫార్మసీ విద్యాసంస్థల్లో స్థానం దక్కించుకున్నాయి. ఫార్మాస్యూటికల్ విద్య, పరిశోధన, నాణ్యమైన బోధన, ఆధునిక మౌలిక సదుపాయాల

GITAM
DEEMED TO BE UNIVERSITY

కల్పనలో గీతం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలకు ఈ గుర్తింపు నిదర్శనమని ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్ పేర్కొన్నారు. ఈ ఘన విజయానికి కృషి చేసిన రెండు ఫార్మసీ స్కూళ్ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బందిని గీతం యాజమాన్యం అభినందించింది.

# ఘనంగా గురుపౌర్ణిమ వేడుకలు

**సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు**

**పటాన్‌చెరు, జూలై 29 (తెలంగాణ వాణి):**
గురుపౌర్ణిమ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి దంపతులు అమీన్‌పూర్ డివిజన్ సాయి కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయిబాబాకు పాలాభిషేకం, పుష్పార్చన, మహా హారతిలో పాల్గొన్న అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భారతి నగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ, ఓల్డ్ ఎంఐజీ కాలనీల్లో జరిగిన గురుపౌర్ణిమ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గురువుల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. గురువుల బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ బాల్‌రాజ్, బీఆర్ఎస్



సీనియర్ నాయకుడు జగన్నాథ్ రెడ్డి, మాక్ సొసైటీ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, ఓల్డ్ ఎంఐజీ కాలనీ కమిటీ సభ్యులు అనిత, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ నాగమణి, సత్య నారాయణ, వెంకట్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్




**చందంపేట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించి భూ సమస్యలకు పరిష్కారం చూపాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. చందంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, రెవెన్యూ అంశాలపై తహసీల్దార్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. భూ రీ–సర్వే, అటవీ, ప్రభుత్వ భూముల సమస్యలను గ్రామాల వారీగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. భూముల సర్వే సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతుల సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. బొల్లారంపట్టి, అచ్చంపేట గ్రామాల భూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావాలని, వారం రోజుల్లోపు రికార్డుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. రీ–సర్వే ప్రక్రియను ఆర్డీఓ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.



# ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 29 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు నియోజకవర్గంలో నివాసం ఉంటున్న ఇతర రాష్ట్రాల ప్రజలు స్థానికంగానే ఓటరు వివరాలు నమోదు చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్‌చెరు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు, వ్యాపారులతో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వానికి పటాన్‌చెరు నియోజకవర్గం ప్రతీకగా నిలుస్తోందని, ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారందరినీ సమానంగా ఆదరిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు సమీపిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, మాదిరి పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డుపై నిలిచిన మురుగు నీరు



**వనపర్తి : జూలై 29, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరో వార్డులో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గుంతలు పడటంతో కురిసిన వర్షం నీరు, మురుగు నీరు అక్కడికి చేరి నిలిచి పోయింది. దీంతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అయినా మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాహనదారులు , కాలనీ ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే చొరవ తీసుకుని వర్షం నీరు, మురికి కాలువల నీరు రోడ్డుపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వన మహోత్సవం లక్ష్యాలు పూర్తి చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు జలసిరి ఫామ్‌పాండ్ల నిర్మాణాలను వేగవంతం చేయా లని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల వారీగా ఫామ్‌పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎల్–3 జాబితాలోని అర్హులను ధృవీకరించి ఇందిరమ్మ ఇళ్ల మం జూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వాగుల వద్ద ప్రజలు, పశువుల కాపరులు, మత్స్యకారులు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**రాజాపేట, జూలై 29 (తెలంగాణ వాణి విలేఖరి):**
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జరిగిన కార్యక్రమాల్లో పంచామృతాభిషేకం, గురుపాదుకా పూజ, పల్లకి సేవ, వేద ఆశీర్వచనం, భజనలు, మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయాన్ని పూలతో, పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మను సత్కరించగా, ఆలయ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండలం రేణికుంట పిఎసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, పిట్టల జయరాములు మల్ల గూడెం సర్పంచ్ చెర్లపల్లి బాలరాజు రెడ్డి లను సత్కరించారు.

## మట్టిలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

భారీ వర్షాల కారణంగా రోడ్డు పక్కనున్న మట్టిలో ఆర్టీసీ బస్సు కూరుకుపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురైన ఘటన బుధవారం కామారెడ్డి మండలంలోని అడ్లూరు రోడ్డుపై చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, గాయాలు జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి బస్టాండ్ నుంచి గిద్ద వయా పోసానిపేట్--గోకుల్ తండా వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అడ్లూరు రోడ్డుపై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాలకు దారి ఇవ్వడానికి డ్రైవర్ బస్సును రోడ్డు పక్కకు తీసుకెళ్లాడు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డు పక్కనున్న మట్టి పూర్తిగా తడిసి బురదగా మారడంతో బస్సు టైర్లు అందులో కూరుకుపోయాయి. బస్సును బయటకు తీసేందుకు డ్రైవర్ ప్రయత్నించినా టైర్లు మరింతగా బురదలో ఇరుక్కుపోవడంతో బస్సు ఒకవైపుకు ఒరిగి ప్రమాదకర స్థితికి చేరుకుంది.

## స్త్రీనిధి ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్‌గా హీనా బేగం విజయం



**సంగారెడ్డి/నాగల్‌గిద్ద, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఉమ్మడి మెదక్ జిల్లా స్త్రీనిధి పరపతి సహకార సమైక్య డైరెక్టర్ ఎన్నికల్లో నాగల్‌గిద్ద మండలం ఎస్జీ గ్రామానికి చెందిన హీనా బేగం ఆరు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రస్తుతం ఆమె నాగల్‌గిద్ద మండల మహిళా సమైక్య అధ్యక్షురాలిగా కొనసాగు తున్నారు. విజయం అనంతరం హీనా బేగం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు, స్త్రీనిధి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నీతి, నిజాయితీతో సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు అబ్దుల్ రహీం కూడా ఎన్నికల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



**చందంపేట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించి కందులు, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం



**రాజాపేట, జూలై 29 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందా రమేష్, ప్రధానోపాధ్యాయులు తద్క రాజు, శ్రీనివాసులు, భరత్ కుమార్ గౌడ్ తదితర ఉపాధ్యాయులను ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.

## భవన కార్మికుల సంక్షేమానికి అండగా మాద్రి పృథ్వీరాజ్



**పటాన్‌చెరు, జూలై 29 (తెలంగాణ వాణి):**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. పటాన్‌చెరులో తెలంగాణ రాష్ట్ర భవన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పెయింటర్లు, మేస్త్రీలు, కూలీలు సంఘంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్‌ను సంఘ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. అనంతరం భవన కార్మికుల నూతన వేతన రేట్ల బోర్డును ప్రారంభించారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం, న్యాయమైన వేతనాలు అందేలా కృషి చేస్తానని, సంఘంలోని ప్రతి సభ్యుడికి తన సొంత ఖర్చులతో బీమా సౌకర్యం కల్పిస్తానని పృథ్వీరాజ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్, రాము, గుండమోల్ల రాజు, సంఘ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## 15 ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రేకొండ గ్రామస్తులు



**చిగురుమామిడి, జూలై 29 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామానికి గత 15 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, బ్యాంకులు తదితర పనుల కోసం ప్రతిరోజూ వెళ్లే గ్రామస్తులు కాలినడకనే ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. గతంలో ఉదయం, సాయంత్రం వేళల్లో రేకొండ నుంచి చిగురుమామిడికి ఆర్టీసీ బస్సు నడిచేదని, ప్రస్తుతం ఆ సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రేకొండ నుంచి చిగురుమామిడి మండల కేంద్రానికి ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామస్తులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

**అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, మంజూరైన పనులను గడువులో పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తాగునీరు, విద్యుత్, రోడ్లు, రవాణా, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్లు, విద్యా రంగంపై సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆరుతడి పంటలు, ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, ఎంపీడీఓ సురేష్, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గురువు స్థానం అత్యున్నతం.. ఆశీస్సులు జీవితానికి మార్గదర్శకం

**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గురువు స్థానం సమాజంలో అత్యున్నతమైనదని, గురువుల ఆశీస్సులు జీవితానికి సరైన మార్గాన్ని చూపుతాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పంచవటి క్షేత్రంలోని శ్రీ శ్రీ కాశీనాథ్ బాబాను ఎమ్మెల్యే సంజీవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబా ఆశీర్వాదం తీసుకుని ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గురువులు చూపించే ధర్మ మార్గం సమాజ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకుని, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆశ్రమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సమస్యలపై మున్సిపల్ చైర్మన్ ఆకస్మిక పరిశీలన



**జమ్మికుంట, జూలై 29, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట పట్టణంలో కురిసిన వర్షం నేపథ్యంలో వరద నీటితో సమస్యలు ఏర్పడుతున్న ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పరిశీలించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్వల్ప వర్షానికే నీరు నిలిచిపోవడంతో పాటు, హుజురాబాద్ రోడ్డు నుంచి వచ్చే వర్షపు నీరు శ్రీరామ హాస్పిటల్ ప్రాంతంలో చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితిని ఆయన పరిశీలించారు. డ్రైనేజీలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు తదితర చెత్తాచెదారం పేరుకుపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా మున్సిపల్ జేసీబీ వాహనం సహాయంతో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, నీటి పారుదల సాఫీగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టించారు. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాడుబడిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే సమయంలో వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాల సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న పటాన్‌చెరులో బోనాల పండుగ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, జూలై 29 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు పట్టణంలో ఆగస్టు 10న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కోదండ సీతారామ స్వామి దేవాలయంలో నిర్వహించిన పుర ప్రముఖుల సమావేశంలో బోనాల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచాలని వినతి



**హుస్నాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్‌లో భాగంగా బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించిన అనంతరం ఆర్డీఓ రామ్మూర్తిని కలిసి ప్రజల సౌకర్యార్థం కొత్త పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి బూత్ కమిటీల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ సభ్యుడు ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, తోట స్వరూప, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పార్టీ నాయకులు తగురం లక్ష్మణ్, రాయికంటి చందు, తోట సమ్మయ్య, ఎర్రవెల్లి ప్రశాంత్, పెందోట భుశంకర చారి, ఇల్లందుల తిరుపతి, బొడిగె వెంకటేష్, ఎర్రోజు సాయికృష్ణ, నంద కుమార్, వరియోగుల మురళీధరస్వామి, విలసాగరం మురళీమోహన్, కౌన్సిలర్ అభ్యర్థులుగా పార్టీ తరుపున పోటీచేసిన అభ్యర్థులు బూత్ అధ్యక్షులు, బ్లాక్ బి ఎల్ ఏ 2 లు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం.. బీఎల్‌ఓలకు సన్మానం



**ఇబ్రహీంపట్నం, జూలై 29 (తెలంగాణ వాణి విలేకరి):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్‌ఓలు, ఎన్యుమరేటర్ సహాయకులను గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, అర్హుల పేర్ల నమోదు, తప్పుల సవరణ వంటి సేవలు అందించిన సిబ్బందిని అభినందించారు. బీఎల్‌ఓలు కుమారం మాధవి, లోక సరిత, పుప్పాల రమ్య తదితరులను సర్పంచ్ తరి రామానుజం, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ప్రాధాన్యత ఎంతో ఉందని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బంది సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సున్నం సత్యం, వార్డు సభ్యులు దోనికెన రాజేష్, నాంపల్లి వెంకటాద్రి, కోటగిరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సాయం



**హుస్నాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
హుస్నాబాద్ నల్లరాళ్లవాడకు చెందిన కాషవేణి హరీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన 2009 ఎస్ఎస్‌సీ బ్యాచ్ బాల్యమిత్రులు కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.27,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సహాయం చేసిన స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడవేని రమేష్, బత్తుల శంకర్ బాబు, రాంమోహన్, ఆకారపు ప్రశాంత్, కోంకటి కిశోర్, ఖాతా మురళి, మాచర్ల శ్రీనివాస్, గుడాటి బాలు, కాంసాని నరేష్, మిత్రులు పాల్గొన్నారు.

## దిగువ మానేరు జలాశయానికి జలకళ



**తిమ్మాపూర్, జూలై 29, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో కరీంనగర్ జిల్లా ఎల్ఎండి దిగువ మానేరు జలాశయానికి ఇన్ఫ్లో ప్రారంబమైంది. ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రం వరకు 1000 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు ఏఈ వంశీ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 24 టీఎంసిలు కాగా ప్రస్తుతం 5.5 టిఎంసిల నీరుంది. మరో రెండు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో జలాశయానికి ఇన్ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## రైతు వేదికలో మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

**రాజాపేట, జూలై 29 (తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఎల్‌నినో మిటిగేషన్ మెజర్స్, మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు చర్చించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేకే ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం

**-- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**తిమ్మాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేకే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.
తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో 99 మంది లబ్ధిదారులకు రూ.31.92 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.
రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి పవన్ కుమార్, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్రా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, నుస్తులాపూర్, పోరండ్ల సింగిల్ విండో చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత ఆకినపల్లి వెంకటలక్ష్మి సంస్మరణ సభ



**జమ్మికుంట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో నేత్రదాత ఆకినపల్లి వెంకటలక్ష్మి సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. గుండెపోటుతో మృతి చెందిన వెంకటలక్ష్మి నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టిలోపం ఉన్న వారికి చూపు ప్రసాదించడం గొప్ప మానవతా సేవ అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో అవయవదానం, నేత్రదానం, శరీరదానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్, మద్దెర్ల సారంగపాణి, ఒల్లాల బాపు శెట్టి, రావికంటి రవీందర్‌తో పాటు యోగా సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు




**కొండాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి విలేకరి)**
కొండాపూర్ డివిజన్ రాజారాజేశ్వర నగర్ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రాజేశ్వర నగర్ కాలనీ అధ్యక్షులు సుద్దపల్లి విజయ కృష్ణ, కొల్లూరి మధు ముదిరాజ్, ఎం.సూర్యనారాయణ, అజయ్ సింగ్, చిట్టి రాజాబాబు, మద్దిలేటి, డాక్టర్ వెంకటేష్, ప్రసాద్ తదితరులతో అలాగే కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోహెడ లో ఘనంగా గురుపూజ మహోత్సవ వేడుకలు.



**హుస్నాబాద్ జూలై 29 (తెలంగాణ వాణి ఆర్ సి)**
కోహెడ మండల కేంద్రంలో గురుపూజ మహోత్సవ సందర్భంగా మండలంలో వివిధ సామాజిక సేవ రంగంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సిద్దిపేట జిల్లా సమన్వయకర్త వేముల వీరస్వామి, కోలాటం జానపదం బ్రహ్మంగారి ఆట గురువు గా రాణిస్తున్న సందర్భంగా సామాజిక కార్యకర్తలు కళాకారులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం నాకేమిచ్చింది కాకుండా సమాజానికి నేను ఏం చేస్తున్నానని తపించే వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు రావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మాకు చదువు చెప్పిన గురువులను గుర్తు చేస్తూ వారి పాదపద్మాలకు నమస్కరిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని నేటి యువతకు సందేశం ఇచ్చారు ఎక్కడ గురువును గౌరవిస్తారు అక్కడ పరిపూర్ణమైన వ్యక్తులు తయారవుతారని వారు పేర్కొన్నారు తల్లిదండ్రుల తర్వాత గురువుల పాత్రని చాలా ముఖ్యమని పేర్కొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో చింతలపల్లి తిరుపతిరెడ్డి, గౌరవేని కొమురెల్లి, ప్రముఖ సామాజిక కార్యకర్తలు డాక్టర్ వేల్పుల జయశంకర్,పిడిశెట్టి రాజు, మల్లేశం,గణేష్, జాగిర్ రాజు, నక్క యాదిరెడ్డి, కళాకారులు,కళాభిమానులు, కళాపోషకులు, సంకల్ప సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి : ఎమ్మార్వో నాగార్జున



**రాయికల్, జూలై 29 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటరు మ్యాపింగ్ 100 శాతం పూర్తయిందని ఎమ్మార్వో నాగార్జున తెలిపారు. మండలంలో మొత్తం 52,695 మంది ఓటర్లు ఉండగా, వారిలో 27,901 మంది మహిళలు, 24,794 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 48,028 ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేయగా, 4,667 ఓట్లు మరణం లేదా డబుల్ ఎంట్రీ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో పాల్గొన్న బిఎల్ఓ లను సూపర్వైజర్లు, నాయబ్ తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ, కమిషనర్, మేనేజర్, ఆర్పీ లకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో మొదటి స్థానంలో రాయికల్ మండలం నిలిచిందని తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీసుల అప్రమత్తత

**వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఎస్పీ అశోక్ కుమార్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి పరిస్థితులను సమీక్షించారు. పోలీసు అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ట్రాఫిక్ అంతరాయాలు తొలగించడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరికలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాగులు, వంకలు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు సూచించారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిఘా పెంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి డయల్-100కు సమాచారం అందించాలని కోరారు.

## నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో బీజేపీ బూత్ స్థాయి పర్యవేక్షణ



**హైదరాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**
బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో బూత్ స్థాయి కార్యకలాపాలను పార్టీ నాయకులు విస్తృతంగా పర్యవేక్షించారు. డివిజన్ సంయోజకులు, ఇన్‌చార్జి కోఆర్డినేటర్, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, ఉప్పల్ ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీంద్ర సాగర్, జిల్లా అధికారిక ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ డివిజన్ పరిధిలోని బూత్‌లను సందర్శించి బూత్ కమిటీల పనితీరు, సంస్థాగత కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు అనిత పద్మారెడ్డి, బొల్లం చంద్రమౌళి, జి. రాజిరెడ్డి, గంధమల్ల గోపి, మంజుల వాణి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, ఉదయ్ రెడ్డి పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో జీవన్ రెడ్డి



**జగిత్యాల, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గురు పౌర్ణమి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. దావ వసంత సురేష్‌తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం స్వీకరించి భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి, బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, అదిరెడ్డి, రాజేందర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, విష్ణు, మురళి, హరీష్ రావు, రవి, శ్రీధర్ రెడ్డి, కొక్కు శేఖర్, రఘునాథ్, బుల్లెట్ రాజిరెడ్డి, కాటిపల్లి నారాయణ, సురకంటి రాజిరెడ్డి, దర్శకుమార్, హన్మండ్లు, రాజు, నల్ల గంగారెడ్డి, గంగాధర్, స్వామి, రొట్టె శ్రీను, ఎండీ రుక్కు, ప్రణయ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షంలోనూ కొనసాగిన అన్నపూర్ణ సేవా సమితి అన్నదానం



**జమ్మికుంట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమం సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. భారీ వర్షం కురిసినా సేవా కార్యక్రమాన్ని నిలిపివేయకుండా సమితి సభ్యులు భక్తులు, నిరుపేదలకు అన్నదానం అందించారు. గత నాలుగేళ్లుగా దాతల సహకారంతో ఒక్కరోజు కూడా విరామం లేకుండా నిత్యాన్నదానం నిర్వహిస్తున్న సమితి సేవలను స్థానికులు, భక్తులు అభినందించారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులను పలువురు ప్రశంసించారు.

## ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జనతా వికాస్ పార్టీ

**జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా**




**వనపర్తి, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించాలనే లక్ష్యంతో జనతా వికాస్ పార్టీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రధాన లక్ష్యాలు పేద కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం, వ్యవసాయ అభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పారిశ్రామిక అభివృద్ధి అని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక సమావేశంలో తనను జాతీయ అధ్యక్షుడిగా, పొలుమూరి హర్షవర్ధన్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఎం. అభినయ్‌ను జాతీయ కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. త్వరలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు ఆసిరెడ్డి, ఇస్రంపల్లి సుదర్శన్, వీరయ్య పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన కేసులో నిందితుడికి జైలు శిక్ష

**జగిత్యాల, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడు మందుల రాజేష్‌కు పోక్సో ప్రత్యేక కోర్టు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.6,500 జరిమానా విధించింది. 2024లో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో దర్యాప్తు అధికారులు సేకరించిన ఆధారాల ఆధారంగా కోర్టు తీర్పు వెలువరించింది. బాధిత బాలికకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రభుత్వ అభియోజకుడు రామకృష్ణారావు, దర్యాప్తు అధికారి డీఎస్పీ రఘుచందర్, అప్పటి ఎస్ఐ సదాకర్, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేశ్, సీఎంఎస్ కానిస్టేబుల్ శ్రీధర్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



**జమ్మికుంట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో వ్యవసాయ పనుల్లో విషాద ఘటన చోటుచేసుకుంది. రైతు అరుకాల కుమారస్వామి పొలం దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద చిక్కుకున్న కుమారస్వామి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. రైతు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జగిత్యాల జిల్లాలో అతి భారీ వర్షాల హెచ్చరిక

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జూలై 29, 30 తేదీల్లో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. అత్యవసర పరిస్థితుల కోసం కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్బందులు ఎదురైతే 7989193131 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. భారీ వర్షాల సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వాగులు, వంకలు, వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు



## షిరిడి సాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**డిండి, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డిండి మండల కేంద్రంలోని షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, నగర సంకీర్తన, సామూహిక అభిషేకాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజలు, భజనలు చేపట్టారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయినాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీనివాస్ మృతికి నివాళులర్పించిన దైద



**నకిరేకల్ : జూలై 29 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ మునిసిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీ కి చెందిన మూడుదుడ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలవేసి , నివాళులర్పించి, వారి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చడం జరిగింది.

## తెల్లాపూర్‌లో ఎస్ఐఆర్‌పై బీఎల్ఏ-2 సమావేశాలు



**తెల్లాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్‌లో భాగంగా తెల్లాపూర్ డివిజన్‌లోని పలు బూత్‌లలో బీఎల్ఏ-2 సమావేశాలు నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఓటరు నమోదు, మార్పులు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి-షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**జమ్మికుంట, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీ లక్ష్మీ గణపతి--షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కిషోరాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ గణపతి హోమం, సాయిబాబా హోమం, మహాభి షేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు గురుపౌర్ణమి ప్రాముఖ్యతను వివరిస్తూ గురువు దైవస్వరూపమని, గురువుల ఆశీస్సులు జీవితానికి మార్గదర్శకమని తెలిపారు. అనంతరం మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సాయిరాం, గణపతి నామస్మరణలతో మార్మోగింది. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ



**నాగిరెడ్డిపేట మండలం జులై 29:(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ.... భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఇంటి వద్ద మరియు సామూహిక ప్రాంతాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని కోరారు . బోర్వెల్ రీఛార్జ్ కుంటలు ఓపెన్ వెల్ , సేద్యపకుంటలో ఏర్పాటుచేసి చేతిపంపుల ద్వారా వాటర్ ట్యాంకు వృధాగా పోయే నీటిని భూమిలోకి పంపించడం రైతులకు సాగునీటి సదుపాయం కల్పించని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి రమేష్ గ్రామ ఉపసర్పంచ్ జయరాజు , వైద్య సిబ్బంది లావణ్య , అంగన్వాడి సమన్వయకర్త వజ్రావ్వ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల



**నాగిరెడ్డిపేట మండలం జూలై 29:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ వెంక గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది . ఇట్టి విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం రోజు వెంకా గౌడ్ కుటుంబీకులను వారి నివాసానికి వచ్చి పరమర్శించారు . కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలిగించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి గోపాల్పేట సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ వాడి సర్పంచ్ మహేందర్ మాలతో మీద ఫ్యాక్స్ మాజీ చైర్మన్ కిచయ్య గారి రాజిరెడ్డి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉత్సాహంగా మాక్ ఎన్నికలు



**హుజురాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**
హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో హౌస్ లీడర్ల ఎంపిక కోసం బుధవారం మాక్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించే లక్ష్యంతో నిజమైన ఎన్నికల తరహాలో నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలను నిర్వహించారు. వివిధ హౌస్‌లకు హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవులకు విద్యార్థులు పోటీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి నాలాలో వ్యక్తి గల్లంతు

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



**హైదరాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి విలేకరి)**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ ప్రేమ్‌నగర్ బీ బ్లాక్ వద్ద రైల్వే అండర్‌పాస్ సమీపంలోని నాలాలో ప్రమాదవశాత్తు ప్రేమ్‌నగర్‌కు చెందిన బాలయ్య (70) గల్లంతయ్యారు.సమాచారం అందుకున్న కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీస్, హైడ్రా, ఎన్‌డీఆర్ఎఫ్, జలమండలి, ఇంజినీరింగ్ అధికారులను కోరారు. అనంతరం బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే గాంధీతో కలిసి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఓటర్ల డిజిటలైజేషన్‌ను రెండు రోజుల్లో పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**జగిత్యాల, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరో రెండు రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన ఆయన.. బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. లోపాలు సరిదిద్దకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో 88.43 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

# గురువులను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలి

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్



**తిమ్మాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గురువులను పూజించే సంస్కారాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అన్నారు.గురుపౌర్ణమి సందర్భంగా కరీంనగర్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో వ్యాస భగవానుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రంగంలో రాణించాలంటే గురువు మార్గదర్శనం అవసరమని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో 50 ఏళ్ల సేవ పూర్తి చేసుకున్న హన్మంతరావు, జీ. నారాయణరెడ్డి, కే. మాదవరావు, కల్వకుంట్ల మనోహర్‌రావులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు బొడ్ల గీతారాణి, బండ శివకుమార్, సాంస్కృతిక కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ సుంకె దేవకిషన్, కమిటీ సభ్యులు మూడపల్లి అనురాద, చెల్లోజు భూమాచారి, బొజ్జ స్వామి కరుణశ్రీ, సీనియర్ న్యాయవాదులు, కుసుంబ కృష్ణారావ్, తుమ్మనపల్లి లక్ష్మణ్ రావ్,కూర శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో అభయాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు



**చిలుకూరు, జూలై 29 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో)**
గురుపౌర్ణమి సందర్భంగా చిలుకూరులోని కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చించాపట్నం రజనీకాంత్ ఆచార్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి సావిత్రమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వీరభద్రం, కట్టెకోల చంద్రయ్య , బొబ్బా సమ్మిరెడ్డి, మాదారపు లక్ష్మయ్య, శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మరియు, అన్నప్రసాదం నిర్వాహకులు రోజా భవానీ, మంగమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల చదువుకు ఎస్పీఎఫ్ ట్రస్ట్ సాయం

**తిమ్మాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



మానకొండూర్ మండలానికి చెందిన అనాథ పిల్లలు కొండ్ర ఆద్యశ్రీ, కొండ్ర అయాన్స్‌ల చదువుకు శ్యాం ప్రసాద్ లాల్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (ఎస్పీఎఫ్) అండగా నిలిచింది. ట్రస్ట్ కన్వీనర్ గోనె శ్రీనివాస్, సభ్యులు చిటికెన కృష్ణకుమార్ రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు సహకారం అందిస్తున్నామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి, విద్యుత్ సమస్యలు రానున్నాయి

### విద్యుత్ శాఖ సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జూలై 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉన్నందున వ్యవసాయం బోరుబావులపై ఆధారపడాల్సి వస్తుందని, వాటికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రజల జీవితంలో కీలకమైందని, నియోజకవర్గాన్ని విద్యుత్



సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.మండల కేంద్రాలు, గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న సబ్‌స్టేషన్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మునుగోడులో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ అభివృద్ధి పనులపై ట్రాన్స్‌కో సీఎండీతో చర్చించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ. సురేష్, నల్గొండ కన్స్ట్రక్షన్ డిఈ నరసింహ, దేవరకొండ డిఈ బాల్య నాయక్, నల్గొండ డీఈ విద్యాసాగర్, చౌటుప్పల్ డిఇ మల్లికార్జున్, నాంపల్లి మునుగోడు చౌటుప్పల్ ఏడీఈలు, అన్ని మండలాల ఏఈ లతోపాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని నియోజకవర్గంగా వనపర్తిని తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి నియోజకవర్గంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పక్కా గృహాలు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, అర్హులైన పేదలకు అవకాశం కల్పించాలని ఆదేశించారు.ఇప్పటికే గుర్తించిన 287 గుడిసెలతో పాటు మిగిలిన గుడిసెలను గుర్తించి వారం రోజుల్లో జాబితా సిద్ధం చేయాలని సూచించారు.




**పీఎం శ్రీ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్**
వనపర్తి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద జరుగుతున్న అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# భద్రత చర్యలు తీసుకోవాలి..జగిత్యాల జిల్లా కలెక్టర్

**వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల: జులై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల, ఆకుసాయిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న లో-లెవల్ వంతెనపై వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. వంతెనపై ప్రవహిస్తున్న వరద నీటి పరిస్థితిని అధికారులు వివరించగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వంతెనను దాటేందుకు ప్రయత్నించవద్దని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.



ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# కమిషనర్ వివాదంపై రాజకీయ దుమారం

- దళిత మహిళా చైర్‌పర్సన్‌ను అవమానించారంటూ ఫిర్యాదు
- కమిషనర్‌పై దురుసు ప్రవర్తన, దాడి చేశారంటూ మరో ఫిర్యాదు

**రామకృష్ణాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహారం రాజకీయ దుమారం రేపింది. కమిషనర్‌పై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించారంటూ ఓ ఫిర్యాదు, దళిత మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అవమానించారంటూ మరో ఫిర్యాదు పోలీసులకు అందడంతో వివాదం ముదిరింది.వర్షాల నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలు, కాల్వల్లో పూడికతీత, పారిశుధ్య పనులు చేపడుతున్న సమయంలో 15వ వార్డులో చైర్‌పర్సన్ భర్త తనతో ఫోన్‌లో అనుచితంగా మాట్లాడటంతో పాటు అక్కడికి వచ్చి దురుసుగా ప్రవర్తించి తనను నెట్టారని కమిషనర్ ఆరోపించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి ఆటంకం కలిగించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మరోవైపు 1వ వార్డులో ముందస్తు సమాచారం లేకుండా పర్యటించడంపై ప్రశ్నించిన కౌన్సిలర్‌తో కమిషనర్ అసభ్య పదజాలంతో మాట్లాడారని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపించారు. దళిత మహిళా చైర్‌పర్సన్‌ను కుల వివక్షను ప్రతిబింబించేలా అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

**-అధికారులపై దాడులు సరికాదు**
కమిషనర్‌పై జరిగిన ఘటనను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా



ఖండించారు. వర్షాల సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులపై దాడులు, బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఈ ఘటన వెనుక మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రాజకీయ ప్రోత్సాహం ఉందని ఆయన ఆరోపించారు.

**-విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**
ఘటనపై ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని నాయకులు కోరారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## బాసరలో వైభవంగా వ్యాస పూర్ణిమ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

**నిర్మల్ / బాసర: జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి దేవాలయంలో వ్యాస పూర్ణిమ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం వ్యాసాలయంలో పూజలు చేసి,వేద పండితులు నిర్వహించిన యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు



పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనల పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. వాగులు, చెరువుల వద్ద ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య, పారిశుద్ధ్య సేవలు, తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపివో శ్రీనివాస్, సిపివో గంగారెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారి



అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిష్మతి కళాశాలలో గురు పౌర్ణమి వేడుకలు

**తిమ్మాపూర్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జ్యోతిష్మతి కళాశాల ప్రాంగణంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, మహా హారతి నిర్వహించారు. భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, ఆయన సతీమణి విజయ, కళాశాల సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, డీన్ డాక్టర్ వైశాలి, అధ్యాపకులు, కళాశాల ప్రతినిధులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి: ఎంపీ వంశీకృష్ణ

**మంచిర్యాల, జూలై 29 (తెలంగాణ వాణి):**



ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గొంతు వినిపించే హక్కును అడ్డుకోవడం సరికాదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. విద్యార్థులు, యువత సమస్యలు, పేపర్ లీకేజీలు, నిరుద్యోగంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా అంశాలపై పార్లమెంట్‌లో స్వేచ్ఛగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# హెచ్ఐవీ పరీక్షలు విస్తృతం చేయాలి: కలెక్టర్



**మంచిర్యాల, జూలై 29 (తెలంగాణ వాణి):**
జిల్లాలో హెచ్ఐవీ పరీక్షలను విస్తృతం చేసి కొత్త కేసులను గుర్తించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అధికారులను ఆదేశించారు. ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమీక్షలో భాగంగా పరీక్షా శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. 2026 డిసెంబరు నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కార్మికుల అన్‌ఫిట్‌పై మానవతా దృక్పథంతో ఆలోచించాలి



**మందమర్రి, జూలై 29 (తెలంగాణ వాణి)**
: సింగరేణి కార్మికుల అన్‌ఫిట్ సమస్యపై ప్రభుత్వం, యాజమాన్యం మానవతా కోణంలో నిర్ణయం తీసుకోవాలని హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సిద్ధం శెట్టి సాజన్ కోరారు. కార్మికుల శ్రమకు తగిన లాభాల వాటా ఇవ్వాలని, సంస్థ లాభనష్టాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్ పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శన్, కేంద్ర కార్యదర్శి నాగనవేణి హరీష్, ఏరియా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, జాయింట్ సెక్రటరీ నీరటి కార్తీక్, హర్షవర్ధన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, శ్రావణ్, జబీర్, కోశాధికారి శ్రావణ్, కాశీపేట-1 ఫిట్ సెక్రటరీ ప్రీత్ పాల్ సింగ్ పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ వంశీకృష్ణ ఆర్థిక సాయం



**మందమర్రి, జూలై 29 (తెలంగాణ వాణి):**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మందమర్రికి చెందిన మిరియాల రాజ్‌కుమార్ చికిత్స కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న రాజ్‌కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఈ సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి మరింత సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాగర్, మైనార్టీ నాయకులు, ఎం డి. ఇసాక్, యూత్ నాయకులు ఎం డి. జావిద్ ఖాన్ పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ సర్వేను శతశాతం పూర్తి చేయాలి



**నిర్మల్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్ఐఆర్ సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. భైంసా మండలం కుంభీ గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటర్లు సర్వేలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు

## మందమర్రిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**మందమర్రి, జూలై 29 (తెలంగాణ వాణి):**
గురు పౌర్ణమి సందర్భంగా మందమర్రిలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఏరియా జీఎం రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రాజలింగు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బపల్లి సత్యనారాయణ స్వామి ఆలయంలో బీజేపీ ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం నిర్వహించి గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిర్నాటి జనార్ధన్ మాజీ ఉపసర్పంచ్ దరవేని రవికుమార్ మిట్టపల్లి ప్రదీప్ ఎలగందుల సత్యం సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల సమయంలో సేవలు అందించాలి: అదనపు కలెక్టర్ భుజంగరావు



**నిజామాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విపత్తుల సమయంలో ఆపద మిత్ర వాలంటీర్లు సమర్థవంతంగా స్పందించి ప్రజలకు సహాయపడాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. ఐడీఓసీలో ఆపద మిత్ర వాలంటీర్లకు కిట్లను పంపిణీ చేశారు. విపత్తుల నిర్వహణ, ప్రథమ చికిత్స, సీపీఆర్ తదితర అంశాలపై ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ, 7వ పోలీసు బెటాలియన్ అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు

## సమన్వయంతో అభివృద్ధి సాధించాలి

### కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పారిశుద్ధ్యం, ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లు, రైతులకు ఎరువుల లభ్యత, ఇంకుడు గుంతలు, ఆయిల్‌పామ్ సాగు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటి చైర్మన్ బి.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ, మండల ప్రత్యేక అధికారి రమేష్, ఆదిలాబాదు గ్రామీణా మండలం ఎంపీడీవో వంశీకృష్ణ, ఏంఆర్ఓ గోవింద్, ఎంపిఓ ఆనంద్, ఇతర అధికారులు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బందులు రానీయద్దు : కలెక్టర్ చిత్రా మిశ్రా

- ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి
- అవసరమైన మరమ్మ త్తులు చేయించండి
- ఆకస్మికంగా జిల్లా ప్రధాన ఆస్పత్రి తనిఖీ
- వైద్యాధికారులతో సమీక్ష
- జీజీహెచ్ అభివృద్ధిపై కలెక్టర్ దిశా నిర్దేశం



**కరీంనగర్:జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసా న్ని మరింత పెంపొందించా లని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్,ఆస్ప త్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహిం చారు.తనిఖీలో భాగంగా సదరం వేయిటింగ్ హాల్,ఫార్మసీ, సిటీ స్కాన్ విభాగం,ఆరో గ్యశ్రీ కౌంటర్,సీనియర్ సిటిజన్ వార్డు,ఎమర్జెన్సీ వార్డు,సర్జికల్ రూమ్,ఓపీ విభాగం,ఆపరేషన్ థియే టర్,ఎన్ఎస్‌డీ క్లినిక్, పల్మనాలజీ వార్డులను పరిశీలించారు.రోగులతో నేరుగా మాట్లాడి అందుతు న్న వైద్య సేవలు,సౌకర్యాల పై ఆరా తీశారు.ఎంసీహెచ్ మాదిరిగా రోగులు,వారి సహాయకులు కూర్చునేం దుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు.
ఆస్పత్రిలో ఎక్కడైనా లీకేజీలు,మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వెంటనే పూర్తి చేయా లని టీజీఎంఐడీసీ అధికారు లను ఆదేశించారు.పరిశు భ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,కనీస సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దని సూచించారు. ఫ్లోరింగ్,దెబ్బతిన్న గోడల మరమ్మత్తులు,తాగునీటి సరఫరా,వాటర్



స్టోరేజ్, విద్యుత్ పనులు,అంతర్గత రహదారులు,వైద్యుల గదుల్లో అవసరమైన సౌక ర్యాలు,అదనపు బెడ్ల ఏర్పాటు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయా లని ఆదేశించారు.
వర్షపు నీరు ఆస్పత్రి ప్రాంగ ణంలో నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వైద్య పరికరా లను సమకూర్చాలని, సీజనల్ వ్యాధుల నియంత్ర ణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు.రోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సేవలు అందిం చాలని,ప్రభుత్వ ఆస్పత్రుల పై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా ప్రతి వైద్య సిబ్బంది బాధ్యతాయు తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ఆస్పత్రి నిర్వహణపై సమగ్ర సమీక్ష**
తనిఖీ అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఛాంబర్‌లో ఆర్ఎంఓ డాక్టర్ నవీనా, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వివరాలు,వారు పనిచేస్తు న్న ఏజెన్సీలు,ఆస్పత్రి ఆదాయం-వ్యయాలు, నిధుల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి నెల,మూడు నెలలు, ఆరు నెలలు,వార్షిక ప్రాతిపదికన ఆదాయం- వ్యయాల బడ్జెట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి సంబంధించిన భవనాల అద్దెలు,అంబు లెన్సులు,జనరేటర్లు,వైద్య పరికరాలు,ఏసీలు,సీసీ కెమెరాలు,వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్,ఆస్పత్రి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,జీజీహెచ్ సూపరిం టెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓడాక్టర్ నవీనా, వైద్యాధికారులు,ఇంజినీ రింగ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి కేసు ఛేదన.. బాల నేరస్థుడు అదుపులో

**నిర్మల్ - కుంటాల: జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కుంటాల మండలం దోనేల్లి గ్రామానికి చెందిన పున్న మహేందర్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న బాల నేరస్థుడిని అదుపులోకి తీసుకున్నట్లు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ తెలిపారు.పోలీసుల దర్యాప్తులో మహేందర్ బ్యాంకు ఖాతా నుంచి నగదు బదిలీ విషయంలో జరిగిన వివాదమే హత్యకు కారణమని తేలింది. సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా బాల నేరస్థుడి ప్రమేయాన్ని నిర్ధారించి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఏఎస్పీ వెల్లడించారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.



## పోలీసులకు చిక్కిన జూదగాళ్లు

**నాగిరెడ్డిపేట మండలం జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మొబైల్ షాప్ లో పేకాట ఆడుతున్నట్లు స్థానిక పోలీస్ లకు సమాచారం అందిన వెంటనే ఎస్సై భార్గవ్ గౌడ్ పేకాట రాయలు ఆడుతున్న స్థలానికి వెంటనే వెళ్లి ఆరుగురిని అరెస్టు చేశారు. అరెస్టులో భాగంగా వారి దగ్గర నుండి రూ,,3659/- నగదును నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు . పేకాట ఆడటం చట్టరీత్యా నేరం . ఇలాంటి కార్యక్రమాలకు పాల్ప డితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై భార్గవ్ కూడా తెలిపారు .



## అనారోగ్య బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే జారె అండ

**అశ్వారావుపేట: జూలై 29 (తెలంగాణ వాణి)**
అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అండగా నిలుస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నియోజకవర్గానికి చెందిన 278 మంది బాధితుల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను అధికారులకు అందజేశారు.అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామానికి చెందిన కట్టం రవి గుండె శస్త్రచికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రూ.2.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ చెక్కును అందించారు. పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.





# నిండుకుండలా తాలిపేరు

### ఆయకట్టుకు సాగునీటి భరోసా

**చర్ల: జూలై 29 (తెలంగాణ వాణి)**
ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో తాలిపేరు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. దీంతో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,500 ఎకరాల ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వర్షాలు తగ్గినా ఖరీఫ్ పంటలకు సాగునీటి కొరత ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
తాలిపేరు గేట్లు ఎత్తడంతో జలకళను వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డ్యాం వద్దకు చేరుకుని దృశ్యాలను ఆస్వాదిస్తున్నారు. అయితే సహజ అందాలతో అలరారే తాలిపేరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించి



పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గురుపూజోత్సవం

**నిర్మల్ - భైంసా, జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పాఠశాల కమిటీ సభ్యులు శాలువాలు, స్మారక చిహ్నాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ 100% పూర్తి.. అధికారులకు అఖిలపక్ష అభినందనలు



**ఎల్లారెడ్డి: జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి కావడంపై అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్, ఎమ్మార్వో ప్రేమ్‌కుమార్ అఖిలపక్ష నాయకులకు మిఠాయిలు పంచి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు అధికారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ అభ్యర్థుల ధృవీకరణ ప్రక్రియ పరిశీలన



**ఎల్లారెడ్డి: జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ నియామకాలకు సంబంధించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రక్రియను జిల్లా సంక్షేమ అధికారి కుమారి ఐ. ప్రసన్న పరిశీలించారు. ధృవీకరణ ప్రక్రియ నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎస్. పద్మ, సీనియర్ అసిస్టెంట్ ఎల్. మహిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## నర్సుల సస్పెన్షన్‌పై ఉద్యోగ సంఘాల ఆగ్రహం



**ఎల్లారెడ్డి: జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం రోగులకు ఇన్ఫెక్షన్ సోకిన ఘటనలో ఇద్దరు జూనియర్ స్టాఫ్ నర్సులను సస్పెండ్ చేయడం, కాంట్రాక్ట్ వైద్యుడిని తొలగించడంపై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. సరైన విచారణ, కారణాల నిర్ధారణ లేకుండానే చర్యలు తీసుకోవడం అన్యాయమని నర్సింగ్ అసోసియేషన్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, టీవీవీపీ జాక్ నాయకులు పేర్కొన్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకుని నర్సులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆందోళన చేపడతామని తెలిపారు. ఇలాంటి చర్యలు వైద్య సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## న్యూయార్క్‌లో వైభవంగా ఆషాడ బోనాలు

న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఐసెన్ హోవర్ పార్క్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రవాస తెలుగు కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. లాంగ్ ఐలాండ్ డిప్యూటీ డైరెక్టర్ మెంగ్ లీ, లెజిస్లేటర్ రోజ్ మేరీ వాకర్, టౌన్ క్లర్క్ రాగిని శ్రీవాత్సవ ఈ వేడుకలకు అతిథులుగా హాజరయ్యారు. నైటా అధ్యక్షుడు రవీందర్ కోడెల అధ్యక్షత వహించారు. ప్రముఖ గాయకుడు రసమయి బాలకిషన్, సినీగేయ రచయిత కాసర్ల శ్యామ్, జానపద కళాకారుడు నల్లగొండ గద్దర్, ఆవిష్కరించారు.



# 'ఆదర్శ కుటుంబం'లో నివేదా పేతురాజ్..

## స్పెషల్ గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చిన మేకర్స్



విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. మొదట నివేదా పేతురాజ్ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలకు చెక్ పెడుతూ మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టం చేశారు. వీడియోలో వెంకటేశ్ సరదా డైలాగ్‌లతో ఆకట్టుకోగా, నివేదా చిరునవ్వుతో ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. గ్లింప్స్‌లో వెంకటేశ్ ఇంటి నుంచి కోపంగా బయటకు వచ్చి, నేటి మహిళలపై సరదాగా వ్యాఖ్యలు చేస్తారు. అదే సమయంలో ఎదురుగా నివేదా పేతురాజ్ నవ్వుతూ కనిపించడంతో, "ఆడది అంటే ఇలా నవ్వాలి" అంటూ తన భార్య గురించి వెంకటేశ్ చెప్పే కామెడీ డైలాగ్ నవ్వులు పూయిస్తుంది. చివర్లో కమెడియన్ సత్య వచ్చి "ఊరుకో నాయనా.. ఇది మన ఆదర్శ కుటుంబం" అని చెప్పడంతో వీడియో ముగుస్తుంది. ఈ చిత్రంలో శ్రీనిధి స్వర్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌ను బట్టి చూస్తే నివేదా పేతురాజ్ పాత్రకు కూడా కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ కెరీర్‌లో ఇది 77వ చిత్రం కాగా, నారా రోహిత్ మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

# 'మిస్ హైదరాబాద్' నుంచి హీరోయిన్ వరకు..

## తన సినీ ప్రయాణం చెప్పిన శ్రీ గౌరీ ప్రియ

**హైదరాబాద్, జూలై 28:** 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ తన సినీ ప్రయాణం, చదువు, సంగీతంపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ టీవీ యాంకర్‌గా పనిచేయలేదని, చిన్నప్పటి నుంచే కర్ణాటక సంగీతం, లలిత సంగీతం నేర్చుకుంటూ పెరిగానని చెప్పారు. ప్రొఫెషనల్ సింగర్ కాకపోయినా పలు రియాలిటీ షోలలో పాల్గొన్నానని, వాటి ద్వారానే వినోద రంగంపై అవగాహన పెరిగిందన్నారు. 2018లో 'మిస్ హైదరాబాద్' టైటిల్ గెలుచుకోవడం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని, అయితే కరోనా కారణంగా రెండేళ్ల పాటు అవకాశాలు ఆలస్యమయ్యాయని తెలిపారు. కోవిడ్ సమయంలో ఆహాలో విడుదలైన 'మెయిల్' వెబ్‌సిరీస్‌తో తనకు తొలి నటిగా అవకాశం వచ్చిందని, అక్కడి నుంచి వరుసగా సినిమాల్లో అవకాశాలు లభించాయని చెప్పారు. హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (బీమ్) పూర్తి చేశానని, మార్కెటింగ్, మేనేజ్‌మెంట్ అంశాలపై తనకు ప్రత్యేక ఆసక్తి ఉందన్నారు. హీరోయిన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని, జీవితంలో ఎలాంటి అవకాశాలు వస్తాయో ముందుగా చెప్పలేమని శ్రీ గౌరీ ప్రియ పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఒక అదనపు నైపుణ్యం ఉండాలని తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో సంగీతం నేర్చుకున్నానని చెప్పారు. డిబేట్స్, ఎలక్యూషన్స్, డ్యాన్స్, క్రీడలు వంటి ప్రతి పోటీలో పాల్గొనేదానినని, అందువల్లే స్టేజ్ ఫియర్ ఎప్పుడూ రాలేదని తెలిపారు. పాల్గొనడమే ముఖ్యమనే భావన చిన్నతనం నుంచే అలవడిందన్నారు. భవిష్యత్తులో సినిమాల్లో పాట పాడే అవకాశం వస్తే తప్పకుండా పరిశీలిస్తానని, అయితే అది దర్శకులు, నిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని శ్రీ గౌరీ ప్రియ ఆశాభావం వ్యక్తం చేశారు.





# ఎవరూ నమ్మకండి

రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం, దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకొచ్చింది. రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com